నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 19 జనవరి 2025 | పేజీలు 12

# వైభవంగా అధికారా నంది కుంబాభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రధాన ద్వారం కంచుగడప వద్ద ఉన్న అధికారానంది కుంబాభిషేకంలో భాగంగా మొదటి రోజు శనివారం అంకురార్పణ పలు పూజా కార్యక్రమాలను దేవస్థానం ప్రధాన



అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకరన్ గురుకుల్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, ఏఈఓ లోకేష్ రెడ్డి, సూపర్డెంట్ అండ్ సీఎస్ఓ నాగ భూషణంయాదవ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్ ప్రధాన అర్చకులు గురుకుల్, కరుణాకర్ గురుకుల్, ముఖ్య అర్చక ఎస్ఎంకె శ్రీనివాస్ గురుకుల్, ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి పౌరోహితుడు అర్ధగిరి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఫ్లెమింగో ఫెస్టివల్

# వేడుకలు ప్రారంభం



**ఫ్లెమింగో బెలూన్‌ను ఎగురవేసిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**




**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజులు పాటు ప్రతిష్టా త్మకంగా నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలను తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.ఎన్. విజయశ్రీ ఆధ్వర్యంలో శనివారం అట్టహా సంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, విచ్చేశారు. వీరికీ కళాకారుల ప్రదర్శనలతో, మేళతాళాలతో, డబ్బువాయిద్యాల నడుమ స్థానిక హెూలీ క్రాస్ జంక్షన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు శోభాయాత్ర నిర్వహించారు. మంత్రితో పాటు కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, టూరిజం ఆర్డి రమణ ప్రసాద్, పాల్గొ న్నారు. అనంతరం కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాన్ని మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మైదా నంలో ఏర్పాటు చేసిన పలు రకాల ప్రభుత్వ స్థాల్స్‌ను సందర్శించారు. ఫ్లెమింగో పండుగకు సంబందించిన జ్యోతి ప్రజ్వలను ప్రారంభించారు. వీరితో పాటుగా మాజి ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్ సుబ్రమణ్యం, మాజీ మంత్రి పరసా వెంకటరత్నయ్య, మాజీ ఎమ్మెల్సి వాకాటి నారాయణ రెడ్డి, కొండే పాటి గంగా ప్రసాద్, ఉయ్యాల ప్రవీణ్, టి.ఆదినారాయణరెడ్డి, ఆకుతోట రమేష, ఆర్‌డిఓ కిరణ్మయిలు పాల్గొన్నారు.

**పులికాట్ సరస్సును తిలకించిన కలెక్టర్**

సూళ్లూరుపేట శ్రీహరికోట సమీపంలో ఉన్న పులికాట్ సరస్సును తిరుపతి కలెక్టర్

మిగతా 2లో

# అలిపిరి టోల్‌గేట్ వద్ద ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి ఎస్పి, టీటీడీ ఇన్‌చార్జ్ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ వి.ఎన్. మణికంఠ చందోలు అలిపిరి టోల్‌గేట్ వద్ద శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సీసీ కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించి, విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారి పనితీరుపై ఆరా తీసిన ఆయన, తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఈ ఆకస్మిక తనిఖీల ప్రధాన లక్ష్యం శాంతి భద్రతలను పర్యవేక్షించడం ముఖ్యఉద్దేశ్యమని తిరుమల వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల వాహనాల్లో అనుమానాస్పద కార్యకలాపాలను అరికట్టడం. భక్తుల భద్రతను మెరుగుపరచడం. తనిఖీల సందర్భంగా, విధుల్లో ఉన్న సిబ్బందిని మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని జాగ్రత్తగా పరిశీలించడంతో పాటు అనుమానాస్పద అంశాలను గుర్తించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. భక్తుల రద్దీ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలకు భంగం కలగకుండా,



సకాలంలో స్పందించేలా టీటీడీ పోలీసు సిబ్బందిని సన్నద్ధంగా ఉండమని సూచించారు. సకాలంలో స్పందించడం వల్ల భక్తులకు సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంలో ఇది దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అలిపిరి సీఐ రామ కిషోర్, టీటీడీ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

# 970 కి.మీలో పర్యాటక కోస్టల్ కారిడార్ ఏర్పాటు

**పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:**

ఆంధ్ర రాష్ట్రంలో పర్యాటక శాఖ పరంగా 970 కిలోమీటర్ల మేర పర్యాటక కోస్టల్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం సులూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ పండుగను ప్రారంభించిన మంత్రి మండల పరిధిలోని నేలపట్టు పక్షుల కేంద్రాన్ని సందర్శించారు. చెట్లపై విడిది చేసి ఉన్న విదేశీ పక్షులను తిలకించి వాటి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆనవాయితీగా జరుగుతున్న పక్షుల పండుగను వైసీపీ ప్రభుత్వం పక్కన పడేశారని గుర్తుచేశారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుమకుత వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని జాతీయస్థాయిలో గుర్తించి పర్యాటకులు వచ్చేలా కోస్టల్ కారిడార్ నిర్మాణాన్ని శ్రీకారం చుట్టూ ఉన్నట్లు పేర్కొన్నారు.



## స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంతో ప్రజల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెరుగుతందని తహసిల్దార్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో పరిసరాల పరిశుభ్రతే కాకుండా సంపద సృష్టించేందుకు కావల్సిన ముడి పదార్థం లభిస్తుందన్నారు. గ్రామాల్లో గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించి నిరుపయోగంగా మారిన సంపద సృష్టి కేంద్రాలకు ఒక దశ దిశ ఏర్పడిందన్నారు. ఈ కార్ర్యక్రమంలో ఆర్ఐలు, విఆర్ఓలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ అందరికీ ఆదర్శం -ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు



ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం గూడూరు పురపాలకసంఘం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద రోడ్లు పై ఉన్న చెత్తను శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. పాత బస్టాండ్ ఆవరణంలో ఉన్న దుకాణాల ముందు ఉన్న చెత్తను శానిటేషన్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులతో కలిసి శుభ్రం చేశారు. ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణ ప్రజలకు చెత్తను శుభ్రం చేసి ఎక్కడ బడితే అక్కడ చెత్తను వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గూడూరు పట్టణ ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో కొనసాగుతున్న భక్తులు రద్దీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో



శనివారం వేకువ జాము నుంచే భక్తులు క్యూలైన్లలో కిటకిటలాడుతూ స్వామివారి దర్శనం కోసం బారులు తీరినారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ ముందు జాగ్రత్త చేయగా తగుచర్యలు తీసుకు న్నారు. స్వామివారి ఆలయంలో భక్తులు రద్దీతో కిటకిటలాడింది. ఆలయ పార్కింగ్ ప్రదేశాలు దేవస్థానం పరిసరాల్లో అయ్యప్ప భక్తులతో సందడి వాతావరణం, ఉదయం నుంచి రోడ్లలో బారులు తీరుతున్న భక్తుల, దేవస్థానం వారు భక్తులకు స్నానలు తగిన సౌకర్యాలను ఆలయ అధికార్లు ఏర్పాటు చేశారు.

## కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే బుద్ధి చెబుతారు

**వాకాడు, మేజర్‌న్యూస్:** 2027 సంవత్సరంలో జెమిలి ఎన్నికలు వస్తే రాష్ట్రంలో ఓటమి



ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దించుతారని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం వాకాడులో ఆయన నివాసంలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు కావస్తున్న సూపర్‌సిక్స్ పథకాలు ఇప్పటి వరకు పాముల పరచలేదని ఎద్దేవా చేశారు. ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కేయడం చంద్రబాబు నాయుడుకి అలవాటేనన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమల పరచడంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాటి ఎవరు రారని ఓ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కొడవలూరు దామోదర్ రెడ్డి, సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వాకాడు ఉపసర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాయకులు సుధాకర్ నాయుడు, నాగూర్ రెడ్డి, పెంచల్ రెడ్డి, రాజారెడ్డి, సంపత్ కుమార్ రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు.

## ఫ్లెమింగోల సాక్షిగా తెలుగు తమ్ముళ్ళు, నాయకులపై అసంతృప్తి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో విదేశి పక్షుల పేరుతో నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ పండుగను స్థానిక నాయకుల కనుసన్నల్లో అంగరంగ వైభవంగా నిర్వహించే వారు. అయితే ఈ. ఫ్లెమింగో పండుగను గత ప్రభుత్వం ఒక సంవత్సరం మాత్రమే నిర్వహించారు. నాలుగు సంవత్సరాల తరువాత దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం ఫ్లెమింగో పండుగ జరిపించాలన్నా పట్టుదలతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. విజయశ్రీ ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఫ్లే మింగో పండుగను జరిపించాలని కోరడంతో ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఆదేశాలు రావడం జరిగింది. దీంతో మూడు రోజుల పండుగ జరుపు కునే అవకాశం దక్కింది. కాని రాజకీయ నాయకుల చేతుల్లో కాకుండ అధికారుల చేతుల్లో పెట్టడంతో నాయకుల నోట్లో యలక్కాయ పడినట్లు అయింది. దీంతో నాయకుల పెత్తనం నామ మాత్రంగా ఉండం ఒక తంతూ అయితే మరో తంతూ సూళ్లూరుపేట లో రాజకీయం చేస్తున్న కింద స్థాయి నాయుకులకు స్టేజీ పైకి ఆహ్వానం లేదని ఒక వర్గం, మరో వర్గం నాయుడుపేటకు చెందిన వారికి స్టేజీ మీదికి అవకాశం కల్పించడంతో పేటలో ఉన్న కొంత మంది నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రస్తుతం మూడు పార్టీల నాయకుల మధ్య తెలియని రీతిలో కుమ్ములాటలు, మొదలైనట్టు తెలుస్తుంది. ఇది మా పండుగ మా నాయకత్వంలో జరగాలి ఇందులో నాయుడుపేటకు చెందిన వారి పెత్తనం ఏంటని తెలుగు తమ్ముళ్ళు కొంత మంది నాయుకులపై కసితో ఉన్నట్లు సమాచారం. ఇకపోతే జన సేవా, భారతీయ జనతా పార్టీ కింది స్థాయి నాయకులు కూడ మాకేంటి అన్నా వాదనలు కూడ వినిపిస్తున్నాయి.

# అట్టహాసంగా ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకులు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

వెంకటేశ్వర్ తిలకించారు. అనంతరం అక్కడ ఉన్న ఫ్లెమింగోలను తన సెల్ ఫోన్ ద్వారా ఫోటోలు తీస్తూ అక్కడికి విచ్చేసిన సందర్శకులను అభిప్రాయాలను అడిగి తెలుసు కొంటూ పర్యాటకులతో సరదాగా గడిపిన కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, అనంతరం అట్టకాని తిప్పాలో ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. అనంతరం అక్కడ ఉన్న స్థానికులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.




# తెలుగు వాడి గుండె చప్పుడు నందమూరి తారక రామారావు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రపంచ దేశాలలో తెలుగు వాడి ఖ్యాతిని నిలబెట్టిన ఒకే ఒక్క నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మాజీ ఎంపీపీ వీరేపల్లి హరిబాబు నాయుడు కొనియాడారు. నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను పెనుమూరు మండలంలోని సాతంభాకం గ్రామంలో తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ వీరేపల్లి హరిబాబు నాయుడు ఆధ్వర్యంలో శనివారం తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తారక రామారావు చిత్రపటానికి పూల మాలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరణం లేని మహా నాయకుడు నందమూరి తారక రామారావు సినీ పరిశ్రమలో రారాజుగా వెలుగొంది అలాగే సినీ పరిశ్రమలోనూ,రాజకీయాల్లోనూ ఎదురులేని మనిషిగా నిలబడిన వ్యక్తి. ఆయన భౌతికంగా మనకు దూరమై 29 ఏళ్లు గడిచిన ఆయన్ని ఇలా సత్కరించుకోవడం ప్రతి తెలుగువాడు గర్వించదగ్గ విషయం. భారతదేశంలోనే ఎవరికీ దక్కని గౌరవం ఆయన సొంతం. 1982లో పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అలా పార్టీ పెట్టి పేదప్రజల ఆరాధ్య దైవంగా ఎంతో మందికి ఆదర్శంగా నిలబడిన వ్యక్తి నందమూరి తారక రామారావు. యావత్ భారత దేశంలో తెలుగువారు ఉన్నంతకాలం నందమూరి తారక రామారావుని మరవడం అనేది చాలా కష్టం. ఎల్లప్పుడూ ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి ఎన్టీఆర్. అదేవిధంగా ఆయన తీసుకొచ్చిన పథకాలే దేశం అంతటా ఈరోజుకి ఉండటం ఆ పథకాలనే ఇప్పటికీ అమలు చేయడం అనేది గర్వించదగ్గ విషయం. ప్రతి ఏటా కూడా ఇలాగే ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి చాలా ఘనంగా జరపాలని నిర్ణయించుకున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అబ్దుల్ సలాం, హేమాద్రి నాయుడు, కార్తీక్, వెంకటేష్, ఎన్ఎస్ నాయుడు, చిరంజీవి, తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మరపురాని మహానేత ఎన్టీఆర్

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తెలుగుజాతి మరపురాని మహానేత నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చిట్టమూరు పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎన్టీఆర్‌సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునరంకితమై పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి, మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, గుండుబోయిన కస్తూరయ్య, రామిశెట్టి హరినాథ్, రామిశెట్టి పవన్, కాపులూరు చెంచురామయ్య ఆచారి, అంకయ్య, అన్నమేటి మణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేడు తిరుపతి ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ప్రారంభం

### వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణంలో తిరుపతి ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (బ్లాక్-I&II) నేడు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. తిరుపతి జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, కార్యాచరణ ప్రణాళికను సమీక్షించారు. కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. ఫోరెన్సిక్ లాబొరేటరీ ప్రారంభం జిల్లా భద్రతా రంగానికి, న్యాయ వ్యవస్థకు మద్దతుగా ఉపయోగపడుతుందన్నారు. అతిథుల రాకపోకల ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్ల నిర్వహణ, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచడం వంటి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఅదనపు ఎస్పీ, వెంకట్రావు (పరిపాలన) జేడీ వి.ఈశ్వరమ్మ, ఏర్.ఆర్ డి.ఎస్.పి రవీంద్రారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఫోర్సానిక్ ల్యాబ్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ తోటయ్య మృతి



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,పల్లంపర్తి మాజీ సర్పంచ్ తీపలపూడి తోటయ్య(80) శనివారం తెల్లవారుజామున మృతి చెందారు.స్థానికులు, బాధితులు కథనం మేరకు తెలుగుదేశం పార్టీ తొలితరం నాయకుల్లో ప్రసిద్ధి చెందిన తోటయ్య తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు. అణగారిన సామాజిక వర్గాల నాయకుడిగా పేరొందారు. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి వీరాభిమానిగా పేరు తెచ్చుకున్న తోటయ్య రెండు దశాబ్దాల పాటు పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. అణగారిన సామాజిక వర్గాలకు పెద్ద దిక్కుగా రాజకీయాలలో రాణించి, కొనసాగిన తోటయ్య అనారోగ్యంతో ఎన్టీఆర్ వర్ధంతి రోజున మృతి చెందడం కరుడుగట్టిన పసుపు జెండాపార్టీ నాయకుడిగా, ఎన్టీఆర్ వీరాభి మానిగా తోటయ్య వల్లమాలిన అభిమానానికి నిదర్శనమని చర్చనీయాంశమైంది. పార్టీ సంక్షోభంలోనూ, అధికారంలోనూ తోటయ్యపాత్రపై జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

## దేశం గర్వించ దగ్గ నేత ఎన్టీఆర్

**డక్కిలి, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత



ఎన్‌టి రామారావు యావత్ భారత్‌దేశం గర్వించదగ్గ నాయకుడు అని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, అండమాన్ నికోబార్ దీవులు టీడీపీ ఇన్చార్జి వెంపటి మాధవనాయుడు అన్నారు. అండమాన్ నికోబార్ దీవుల్లోనూ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు.

## రాజకీయ ప్రజ్ఞాశాలి అన్న ఎన్టీఆర్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో రాజకీయ ప్రజ్ఞాశాలి తెలుగుదేశం



పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని రేణిగుంట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎంజిరెడ్డి అన్నారు. శనివారం రేణిగుంట పట్టణంలో చేపట్టిన నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలలో పాల్గొన్నారు. ఆయన సన్నిహితులతో ఎన్టీఆర్ చిత్రపటానికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంజీ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అందరి ఆరాధ్య దేవుడుగా ప్రజల మనసుల్లో చిరస్థానం సంపాదించుకున్న ఎన్టీఆర్ సేవలు మరపురావన్నారు. ఈ కార్యక్రమంలో సోమ్ శేఖర్ రెడ్డి, సుమన్, సాగర్, వేణు పలువురు మండల తెలుగు యువత టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని ఎంపిడిఓ ఇందిర, డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాషా అన్నారు. శనివారం మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయంలో పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పల్లెల్లో ప్రతి పట్టణాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఇందులో భాగంగానే మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పరిశుభ్రత నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను చెత్తను సిబ్బందితో కలిసి శుభ్రపరిచి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కారణజన్ముడు ఎన్టీఆర్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** కారణజన్ముడు నందమూరి తారక రామారావు అని వెదురుకుప్పం మండలంలోని పలువురు టిడిపి నాయకులు కొనియాడారు. శనివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని పలువురు మాట్లాడారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాత గుంటలో తెలుగు తమ్ముళ్లు ఇరు వర్గాలుగా విడిపోయి విడివిడిగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు.

## స్వచ్ఛతపై అవగాహన

**డక్కిలి, మేజర్‌న్యూస్:** స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్లో బాగంగా తహసిల్దార్ కార్యాలయాల పరిసరాలను రెవిన్యూ సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిషాత్మకంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ భారత్



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, ఎఎస్వి వెంకటయ్య, సర్వేయర్ రాజ గోపాల్, వీఆర్వోలు విజయ్‌కుమార్, అమని, విఆర్ఎలు పాల్గోన్నారు.

## బలహీన వర్గాలకు రాజకీయాలు దరిచేర్చిన నేత ఎన్టీఆర్ : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాలకు రాజకీయాలను దగ్గరకు చేర్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామామరావుకే దక్కుతుందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిముషాలు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ 1995లో తెలుగుదేశం పార్టీ నుంచి మొదటిసారి గూడూరు పురపాలక సంఘం ఛైర్మెన్‌గా ఎన్నికైన సందర్భంగా మాజి ముఖ్యమంత్రి రామారావుతో తన అనుభవాలను పంచుకున్నారు. అప్పటి వరకు కొందరికే పరిమితం అయిన రాజకీయాలు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఏర్పాటుతో బడుగు బలహీన వర్గాలకు దగ్గరైనట్లు పేర్కొన్నారు. రామారావు ఏది చేసినా సినిమా అయినా రాజకీయాలు అయినా ఒక చరిత్రగా చిరస్థాయిగా నిలిచే విధంగా వ్యవహరించినట్లు తెలిపారు. పట్టణ, రూరల్ టీడీపీ అధ్యక్షులతో పాటు టీడీపీ నాయకులతో కలిసి 500మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణి చేశారు. అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో నిరుపేదలు, టీడీపీ నాయకులు, కార్య



కర్తలకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి మహిళలను, మగ వారితో సమానంగా గౌరవించింది కూడా ఆయనే అని కొనియాడారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టింది కూడా ఆయనే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, పట్టణ, రూరల్ టీడీపీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు రాజు, మైనారిటీ నాయకులు అబ్దుల్‌రెహ్మాన్, శ్రావణి, నరసింహులు, ఇజ్రాయేల్ కుమార్, మాజీ కౌన్సిలర్ ముమ్మడి వెంకటేశ్వర్లు, కస్తూరయ్య టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్‌పై ర్యాలీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంపై ఎంపీడీవో అన్నపూర్ణ రావు ఆధ్వర్యంలో వాకాడు అశోక పిల్లర్ సెంటర్ కూడలి లో ర్యాలీ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి అశోక్ పిల్లర్ సెంటర్ సమీపము వరకు ర్యాలీ చేపడుతూ పలు దుకాణాదాల వద్ద ఎంపీడీవో రోడ్డు పరిసరాల భాగంలో దుకాణదారులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అదే విధంగా వచ్చిన చెత్తని వీధిలో పడి వేయ రాదని ప్రతి దుకాణదారుడు చెత్తబుట్టలను ఉపయోగించాలని సూచించారు. చెత్త చెదారం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు, మండల్ పరిషత్ కార్యాలయం ఆవరణంలోని ఎంపీడీఓ అన్నపూర్ణారావు, డిప్యూటీ తాసిల్దారు సందీప్ కుమార్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంపై మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ శ్రీనివాసరావు, ఈవో పీఆర్డి ఉమామహేశ్వర రావు, సర్పంచ్ బండి వెంకట రత్నమ్మ, వివిధ శాఖల సిబ్బంది ప్రజాప్రతినిదిలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని యారాగటి పల్లి గ్రామంలో అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో, నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని ఎంబేటీ పోలయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమమును నిర్వహించారు.

## పర్యావరణ పరిరక్షణలో సామాజిక భాగస్వామ్యం పెంపొందించుకోవాలి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణలో సామాజిక భాగస్వామ్యం పెంపొందించుకోలని, స్వచ్ఛత, శుభ్రత ప్రతి ఒక్కరి జీవన విధానం కావాలని చిట్టమూరు ఎంపీడీవో మనోహర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం నుంచి కొత్తగుంట కూడలి వరకు ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధాన కూడళ్ళు, బస్టాండ్లు, కార్యాలయాల పరిసరాలలో చెత్తాచెదారాలను అధికారులతో కలిసి తొలగించారు. పరిశుభ్రతా కార్యక్రమాలు ప్రతి ఒక్కరి బాధ్యతన్న ఆయన మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట శుభ్రత లతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకునేందుకు అంకితమై పనిచేద్దామని పిలుపునిచ్చారు. బుట్ట చేత పట్టి, వ్యర్థాలను తొలగించి, స్వయంగా చెత్త వాహనాన్ని నడిపి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ మారిన ఎంపీడఓ మనోహర్ గౌడ్ పలువురికి మార్గదర్శకంగా మారారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.




## ఆరోగ్యమే మహాయోగం 20న మీ జీ తెలుగులో పున:ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వైవిధ్యభరితమైన వినోదంతోపాటు విజ్ఞానం




పెంపొందించే కార్యక్రమాలను అందిస్తున్న ఛానల్ జీ తెలుగు. ప్రముఖ ఆరోగ్య సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు అందించే సలహాలు, సూచనలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకునే సమగ్ర సమాచారం అందించే కార్యక్రమం ఆరోగ్యమే మహాయోగం. 1278 ఎపిసోడ్స్ సుదీర్ఘకాలంపాటు ప్రసారమైన ఆరోగ్యమే మహాయోగం అశేష ప్రేక్షకాదరణ అందుకుంది. మరింత సమగ్ర సమాచారం, సరికొత్త సందేహాలు, సలహాలతో ఆరోగ్యమే మహాయోగం పున:ప్రారంభం జనవరి 20న, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు, మీ జీ తెలుగులో. ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించనుండగా ప్రముఖ ఆరోగ్య సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు ప్రేక్షకుల సమస్యలు, సందేహాలకు సరైన సలహాలు అందిస్తారు. సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, శారీరక, మానసిక ఆరోగ్యానికి జీవన శైలిలో చేసుకోదగిన సూచనలు ఈ కార్యక్రమం ద్వారా పొందవచ్చు. ఆరోగ్యం, ఫిట్నెస్, ఆహారం, అందం మొదలైన అంశాలపై సమగ్ర సమాచారం పొందేందుకు మంతెన సత్యనారాయణ రాజు అందించే సూచనలు, సలహాల కోసం జీ తెలుగు అందిస్తున్న ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమాన్ని తప్పక చూడండి.



## నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ : కమిషనర్ మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా పొరక పట్టి అధికారులు, సిబ్బంది తో పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని అధికారులు, సిబ్బంది కమిషనర్ తో కలసి ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 2025 లోపు ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించేలా చేయడం, అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే స్వచ్ఛాంధ్ర – స్వచ్ దివస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అందులో భాగంగానే మన ఇల్లు, మన ఆఫీసు, మన పరిసరాలు శుభ్రం చేస్తున్నామని అన్నారు. ఆఫీసు లో మరుగు దొడ్లు, ట్రీటెడ్ వాటర్ సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, సూపరింటెండెంట్, తదితరులు ఉన్నారు.

## నగర పాలక సంస్థలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్" కార్యక్రమం

**- స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**- పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం, పుష్ కాట్ బిన్ల పంపిణీ**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిత్తూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, చుడా చైర్ పర్సన్ కె. హేమలత, నగర పాలక అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు "స్వచ్ఛత ప్రతిజ్ఞ" నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు.. ప్రతినెల మూడవ శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు బాగున్నాయని.. కార్మికులు, అధికారులు మరింత సమన్వయంతో పనిచేసి "స్వచ్ఛ చిత్తూరు"ను మరింత పటిష్టంగా అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమంగా పనిచేసిన కార్మి కులను ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నగ రంలో పారిశుద్ధ్య నిర్వహణకు కోసం పుష్ కార్ట్ బిన్లను పంపిణీ చేశారు. మొక్కను నాటారు.

కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసిం హులు, సీఆర్ రాజన్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. శనివారం నాటి కార్యక్రమాల్లో భాగంగా నగరపాలక సంస్థలో పరిధిలోని 50 వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది. నగరపాలక కార్యాలయంతో పాటు, వార్డు సచివాల యాలను శుభ్రం చేశారు. కట్టమంచి చెరువులో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా పంపిణీ నగరపాలక కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మరణించిన ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ కార్మికులు సంబంధించి ఎక్స్ గ్రేషియా సొమ్ములను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. శనివారం చిత్తూరు నగర పాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు.





## విశాఖఉక్కు ప్రైవేటీకరణ రద్దు హర్షనీయం



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రుల హక్కు అయినా విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ రద్దు చేయడం హర్షనీయమని పాకాల, చంద్రగిరి (మం) మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జీవరత్నం రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. విశాఖపట్నంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం అప్పటి నాయకుడు తేనేటి విశ్వనాథం ముందుండి నడిపించారని 1966లో అమృతరావు అక్టోబర్ 15 ఆమర నిరాహార దీక్ష చేపట్టారని గుర్తు చేశారు. నేడు విశాఖ స్టీల్ ప్లాంట్ కు 1440 కోట్లు రూపాయలతో ప్యాకేజీని ప్రస్తుతం ప్రకటించడం హర్షినియమన్నారు. నిధులు విడుదల చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, ఆంధ్ర రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్టీఆర్‌కి నివాళులర్పిన ప్రభుత్వ విప్ థామస్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలం, కృష్ణ జిమ్మాపురం పంచాయతీ, బలిజ కండ్రిగ గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, గౌరవ నీయులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా నందమూరి తారక రామారావు గారికి ఘన నివాళి అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ ఈ సందర్భంగా చేతుల మీదగా అన్నదానము చేశారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున చేరుకొని నివాళులర్పించినారు.

## పరిసరాల శుభ్రతే ప్రగతికి తొలి మెట్టు



**నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా**

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం అందరి బాధ్యత అని పరిసరాలు శుభ్రతే ప్రగతికి తొలిమెట్టు అని మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి నెల మూడోవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బందిచే పారిశుద్ధ్య పనులు చేపట్టారు. స్వచ్ఛత, శుభ్రత ప్రజల జీవన విధానం కావాలని, ప్రతీ ఒక్కరిలో చెత్త రహిత సమాజం ఆలోచన రావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్‌లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులందరిచేత స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞను కమిషనర్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్‌లో బాగంగాని శుభ్రం చేస్తున్నామన్నారు. చెత్త నిర్వహణ పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజల్లోనూ చైతన్యం రావాలని, ప్రతి ఇంటి నుంచీ చెత్త రహిత సమాజం ఆలోచన రావాలని పిలుపునిచ్చారు. కార్యాలయం ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి , కౌన్సిలర్ చంద్రారెడ్డి, మునిసిపల్ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యుగపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిమూలం



**పుత్తూరు (పిచ్చాటూరు),మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి వర్ధంతిని పురస్కరించుకుని పిచ్చాటూరు లో జరిగిన వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. శనివారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే పిచ్చాటూరు లోని శ్రీకాళహస్తి కూడలి వద్దకు చేరుకొని ఎన్టీఆర్ చిత్రపటానికి కొబ్బరికాయ కొట్టి, పుష్పాంజలి ఘటించారు. అనంతరం పేదలకు రొట్టెలు, పండ్లు ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ జోహార్.. ఎన్టీఆర్ అమర్ రహే.. జై చంద్రబాబు.. జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, టిడిపి నాయకులు రవి రెడ్డి, పద్దు రాజు, వాసు రెడ్డి, భక్తా రెడ్డి, దొరవేలు, చిన్నా, జయచంద్ర నాయుడు, వినాయగం, రవి, రజని తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం : ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని ఆయన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే అమర నాథరెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలలో భాగంగా శని వారం ఆయన బైరెడ్డిపల్లి చెక్ పోస్ట్ కూడలిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నం త వరకు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. నటన రంగం నుంచి రాజకీయ రంగంలో అడుగుపెట్టి బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ తెచ్చిన ఎన్నో పథకాలు నేడు దేశవ్యాప్తంగా అమలవుతుండడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు బట్టల పంపిణి చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో కర్ణాటక హైకోర్టు జడ్జి ఎంజి ఉమా, హీరో నారా రోహిత్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు కర్ణాటక రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎంజి ఉమా కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ రవి. ఆలయ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు తెలుగు సినిమా హీరో నారా రోహిత్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ రవి. ఆలయ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.





# సేవకు గుర్తింపు

– రెండవ ర్యాంకు దక్కించుకున్న చిత్తూరు పార్లమెంటు
– ఎంపీ దగ్గుమళ్ళ కృషి వల్లే సాధ్యమైందంటున్న కూటమి నాయకులు, కార్యకర్తలు




**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** సేవకు గుర్తింపు ఎప్పుడూ ఉంటుందన్న సత్యాన్ని నిజం చేసారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. జనవరి 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ర్యాంకుల జాబితాలో చిత్తూరు పార్లమెంటుకు రెండవ స్థానం దక్కిడమే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేసిన కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందని కూటమి నాయకులు, కార్యకర్తలు చిత్తూరు పార్లమెంటు సభ్యుడి చిత్తశుద్ధిని, ప్రజాసేవను కొనియాడుతున్నారు.

**ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రోత్సాహంతోనే ముందుకు సాగుతున్నా : ఎంపీ దగ్గుమళ్ళ**

ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రోత్సాహం తోనే తాను చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానీయకుండా ప్రజా శ్రేయస్సుకోసం అనునిత్యం శ్రమిస్తానని ఆయన తెలిపారు. అలాగే పల్లె ప్రాంతాల ప్రగతి కోసం 5 కోట్ల పైచిలుకు ఎంపీ నిధులను కేటాయించినట్లు చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు శరవే గంగా సాగుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొన్ని పనులు పూర్తి గాక, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నట్లు చెప్పారు.అదేవిధంగా పా కాల రైల్వే డిపో ఏర్పాటుతో చిత్తూరు పార్లమెంటు రూపురేకలు మారనున్నాయని తెలియజేశారు. ఎంఎస్ఎంఈల ద్వారా యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తానన్నారాయన. అంతేకాకుండా మామిడి రైతుల సంక్షేమంపై దృష్టి సారించానని, ఇందుకోసం చిత్తూరు జిల్లాలో మ్యాంగో బోర్డును నెలకొల్పేందుకు సిద్ధమవుతున్నామన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చిత్తూరు పార్లమెంటు పరిధిలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు చిత్తూరు ఎంపీ. ఇదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆశీస్సులు, చిత్తూరు పార్లమెంటు పరిధిలోని శాసనసభ్యులు, అధికారుల సమన్వయం, సమిష్టి కృషితోనే సాధ్యమైందని ఆయన అన్నారు. అదే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

# వాసన్ ఐ కేర్ ద్వారా 200 మందికి కంటి పరీక్షలు

**– జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో వాసన్ ఐ కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ , జిల్లా రహదారి భద్రత వైద్యురాలు డాక్టర్ పూజావాణి ఉపాధ్యాయ డాక్టర్ ఆలోక్ కుమార గుప్త పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొర్రపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని తెలియజేస్తూ వాహనం నడిపేటప్పుడు మనసు నుండి ఏకాగ్రత ఎంత అవసరమో కంటిచూపు సరిదృష్టి కూడా అంతే అవసరమని అన్నారు. ముఖ్యంగా రవాణా వాహనంలో నడిపే డ్రైవర్లందరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రతి ఒక్కరూ చరవాణి ( సెల్ ఫోన్)అత్యధిక వినియోగం వలన త్వరితగతిన కంటికి అద్దాలు అవసరం కావటం పరిపాటి అయిందని వైద్యురాలు డాక్టర్ పూజావాని ఉపాధ్యాయ తెలియజేశారు. ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ ఆసుపత్రి వారు మాట్లాడుతూ ఇలాంటి కంటి చికిత్స శిబిరాలను అన్ని రకాల వాహనాల స్టాండుల నందు నిర్వహించటానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. దాదాపుగా 200 మంది పైగా మోటర్ వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఆరు మంది డ్రైవర్లకు శుక్లాలు ఉన్నాయని గుర్తించారు. వీరిని తదుపరి చికిత్సకు సూచించారు. కార్యాలయ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక మోటర్ వాహనాల తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీని వాస్, అతికానాజ్, స్వర్ణలత పరిపాలన అధికారులు శ్రీనివాసులు ,విజయ ప్రశాంతి పాల్గొన్నారు.



## యుగ పురుషుడికి ఘన నివాళులు అర్పించిన తెలుగు తమ్ముళ్లు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా.. చిత్తూరు పార్లమెంటు కార్యాలయంలో యుగపురుషుడికి ఘన నివాళులు అర్పించారు. శనివారం చిత్తూరు పార్లమెంటు టీడీపీ శ్రేణులు. ఆ మహనీయుని సేవలను స్మరించుకున్నారు. అంతక ముందు ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్, టీడీపీ జిల్లా పార్టీ కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కాజూరు శ్రీనివాసులు ఇతర నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వ్యక్తి కాదు మహాశక్తి అని, తెలుగువారీ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పి.., వెండితెరపై రారాజుగా వెలుగొందారని గుర్తు చేశారు. రాజకీయాల్లో కొత్త వరవడి సృష్టిం చారని, తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ స్థాపించి, సమాజమే దేవాలయం– ప్రజలే దేవుళ్లని నినదించి, కోట్లాది ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు అని ప్రశంసించారు.ఇదే స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్లా రమేష్, గాంధీ, మహేష్, పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇది మహిళా సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే అమర్

**– మెగా రుణమేళాలో రూ.12.62 కోట్ల చెక్కు పంపిణి**



**వి.కోట, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమ ప్రభుత్వమని మహిళల అభివృద్దే సమాజాభివృద్ధి అని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. వీ. కోట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మెగా రుణమేళా కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రశంగించారు. మహిళలు ఆర్థికంగా సామాజకంగానే గాక పారిశ్రామికంగా ఎదగాలన్నారు. మహిళల కోసం నాడు ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి వారి అభ్యున్నతికి బీజం వేశారని వివరించారు. తదనంతరం ముఖ్యమంత్రిగా చంద్రబాబు సైతం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రధానంగా దీపం పథకంతో పాటు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి మహిళలు స్వశక్తితో రాణించేలా చేసారన్నారు. మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అందులో భాగంగా మహిళలు పారిశ్రామికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక పథకాలను చేపడుతోందని ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహి ళా సమాఖ్య సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు, టీడీపీ నాయకులు రంగనాథ్, రాంబాబు, ఈశ్వర్ గౌడ్, విశ్వనాథ్,సోమశేఖర్, చౌడప్ప రామ్మూర్తి, శబరిష్,,సతీష్, ఉదయ్,కూటమి నాయకులు విజయ్, శివ, దిలీప్ కుమార్, బాబు, నాగరాజు తదితరులు ఉన్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి






**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో యుగ పురుషులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ ఆధ్వర్యంలో పట్టణ టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ కు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఆర్టీసీ బస్టాండ్ సమీపం గల ఎన్టీఆర్ విగ్రహంనకు పాలభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీకాళహస్తి పట్టణం, ఏర్పేడు మండలం శ్రీకాళహస్తి రూరల్ మండలం, తొట్టంబేడు మండలం, రేణిగుంట మండలలులో సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులైన పేదవారికి దాదాపు రూ.11 లక్షలు చెక్కులు అందించారు. రేణిగుంట మండలం మీనాకు 98134, రూపాయలు లక్ష్మణ్ రెడ్డికు 25166 ఏర్పేడు మండలం బి హేమలతకు 87266 మధుకు 60350 తొట్టంబేడు మండలం లక్ష్మయ్యకు 25550 శ్రీకాళహస్తి రూరల్ మండలం ధనుష్ కు 25437 శ్రీకాళహస్తి పట్టణం రాజేష్ కు 107730 భారతీకు 41970 సుస్మిత కు 74000 సీఎం రిలీఫ్ ఫండ్ అందించారు. శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ కార్యాలయం వారు 20 వవార్డులో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ. పట్టణ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి తొమ్మిది నెలల్లో ముఖ్యమంత్రి అయిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు పద్మశ్రీ నటసార్వభౌముడు నటరత్న కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని. అన్ని రంగాలలో చట్ట సభల్లో 33 శాతం మహిళలకు ప్రాధాన్యత కల్పించాడని పేదవానికి కడుపునిండా పట్టెడ అన్నం పెట్టిన నాడే నిజమైన మనకు స్వతంత్రం వచ్చినదని సాటి చెప్పిన ఏకైక వ్యక్తి అని పేదవారికి కూడు, గూడు, గుడ్డ, వైద్యం విద్య కల్పించిన ఏకై వ్యక్తి నందమూరి తారక రామారావు పేదవారికి రెండు రూపాయలకు కిలో బియ్యం అందించిన మహానుభావుడని వారి అడుగుజాడల్లో ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుతున్న మహర్షి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అడుగు జాడలలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా కష్టపడుతు న్నటువంటి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠ రమేష్, చెంచయ్య నాయుడు, మిన్నల్ రవి, గుర్రపు శెట్టి, గాదిపాకల గోపీనాథ్, సుమతి, సుప్రజ, మల్లేశ్వరమ్మ, గాండ్ల కుమార్, కాసరం రమేష్, రామచంద్రయ్య, బషీర్, ఉమేష్ రావు మొరే, నివేదిత మోరే, కుమారి, శాంతమ్మ, సరోజనమ్మ, జిలాని బాషా, షాకీర్ ఆలీ, ఖాదర్ బాషా, నెమల్లూరు బుజ్జి, ఆర్ముగం, కిట్టు, వెంకట రామానాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు ,వెంకటసుబ్బారెడ్డి,కేవీ ప్రతాప్ , మురళి, శివారెడ్డి, ఎమ్మెస్ రెడ్డి. పోలూరు శ్రీనివాస్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు. ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. యుగపురుషుడు మళ్లీ జన్మించాలి ఎస్సివి నాయుడు ఎన్టీఆర్ వర్ధంతిని శ్రీకాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడు సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ సివి నాయుడు స్వగృహంలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి వర్ధంతి నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకులు పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి పుష్ప మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు మాట్లాడుతూ లోకం లో అరాచకాలు ప్రబలినప్పుడు దేవుడు మానవ రూపంలో జన్మించి లోకాన్ని కాపాడతారని, ఎన్టీఆర్ యుగపురుషుడని తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి నాటి అరాచక పరిస్థితులను చక్కదిద్ది రామరాజ్యాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ స్కిట్ చైర్మన్ గురు దశరథం, సత్రవాడ ప్రవీణ్ కుమార్, ప్రకాష్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, గోవింద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు. మాజీ సర్పంచ్ హరి నాయుడు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. మాజీ ముఖ్యమంత్రి కారణజన్ముడు పేద ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు 25వ వర్ధంతి సందర్భంగా ఏర్పేడు మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని పెట్టి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ తెలుగుగంగ ప్రాజెక్టు తీసుకొచ్చి లక్షలాది ఎకరాలు బిడు భూములను సాగు భూములుగా చేసిన ఘనత నందమూరి తారకరామారావుదే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి. పాటు మండల పార్టీ అధ్యక్షులు నైనారు పున్నారావు. మండలపార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ శివ శంకర్ రెడ్డి. పార్లమెంట్ బిసి ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం. పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జయచంద్ర రెడ్డి. నరసింహులు. నిరంజన్. గోపాల్ రెడ్డి. రవి రెడ్డి. షేక్ బి తదితరులు పాల్గొన్నారు.





## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** నూతన ఒరవడి సృష్టిస్తూ, కొత్త కొత్త కథనాలు రాస్తూ ప్రజలకు దూసుకెళ్తున్న సూర్య కేలండర్ ను తిరుపతి రూరల్ మండలం వేధనర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ డాక్టర్ వేదనాయగం తన కాలేజీలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక మంచి మంచి వార్తలు ప్రచురిస్తుందన్నారు. అలాగే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ఉండాలన్నారు.

**సి మల్లవరంలో:** మండలం సి మల్లవరం గ్రామపంచాయతీ నందు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాజానికి ఉపయోగపడేలా అను దినం మంచి వార్తను ప్రచురించాలని, అలాగే పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో కమిషనర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొ న్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పిలు పు మేరకు ప్రతి నేలా 3వ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నినాదం పాటిస్తూ మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం స్వచ్ఛమైన వాతావరణం పనిచేసే చోట శుభ్రతతో మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా, స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చి దిద్దుకుందాం అనే నినాదాన్ని ముందుకు వెళ్లాలి అన్నారు. ఇందులో భాగంగా ఇంటి ఇంటి నుండి 100% చెత్త సేకరణ, చెత్తను 100% తడి చెత్త పొడి చెత్తగా వేరు చేయడం, గణ వ్యర్థాలను 100% శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం చెత్త కుప్పలు లేని సమాజం, చేయడమే ద్యేయంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు ప్రతి నేలా 3వ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర నినాదంతో అంది పుచ్చుకుని కుప్పం మునిసిపాలిటిలో 100% అమలు అయ్యేలా సిబ్బందికి సలహాలు సూచనలు కమిషనరు వి.శ్రీనివాస రావు ఇచ్చారు.

## నేడుపెన్షన్ దారులకు ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్ల జారీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పెన్షన్దారుల సంఘ భవనంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పెన్షన్ దారులకు, ఫ్యామిలీ పెన్షన్ దారులకు ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్ల జారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెన్షన్ దారుల సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి తెలిపారు. ఉచిత లైఫ్ సర్టిఫికెట్ల కోసం పెన్షన్ దారులు, ఫ్యామిలీ పెన్షన్దారులు తమ వెంట సెల్ ఫోను, బ్యాంక్ ఒక ఖాతా నెంబర్, పెన్షన్ పే ఆర్డర్ నెంబర్, ఆధార కార్డు నెంబరు తమ వెంట తీసుకురావాలని సూచించారు. సహృదయ సేవా సంస్థ నిర్వాహకులు డైట్ లెక్చరర్ చంగల్ రాజు ఆధ్వర్యంలో ఈ ఉచిత లైఫ్ సర్టిఫికెట్ల జారీ కార్యక్రమము జరుగుతుందని మోహన్ రెడ్డి తెలిపారు.

## స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో ఆర్డీఓ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో భాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ ఆఫీస్ సిబ్బందితో ఆర్డిఓ ఆఫీస్ ప్రాంగణం మొత్తం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో తన సిబ్బందితో ప్రమాణం చేయించారు. ప్రతివారం స్వేచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు, ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం తొట్టంబేడు తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ రెండు కార్యాలయ ఆవరణ శుభ్రం చేశారు. పరిశుభ్రత ప్రాధాన్యత గురించి అధికారులు వివరించారు. ప్రతి నెలా మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త ఉన్నం వాసుదేవనాయుడు, మండల పరిపాలనాధికారి మధుసూధనారెడ్డి , ఇంచార్జ్ విస్తరణాధికారి అంకయ్య, ఏపీవో సుజాత, ఏపీఎం ఇందిరాగాంధీ, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ఒక ప్రభంజనం. అదొక సంచలనమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు. సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని సంచి కృష్ణయ్య పేర్కొన్నారు.మండలంలోని కొత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ 29 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నాయకులు సిద్దలయ్య నాయుడు,మదన్ మోహన్ నాయుడు, మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యుగ పురుషుడు నందమూరి తారక రామారావు

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు యుగ పురుషులని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హేమావతి పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషు లని ఆయన తెలుగు జాతి కోసం చేసిన సేవలు చిరస్మరణీయ మని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నేటికీ తెలుగు రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచింది అన్నారు. బడుగు బలహీన వర్గాలను ఆదుకోవడంలో ఆయనకు సాటి ఎవరూ లేరన్నారు. మహిళలకు చట్టసభల్లో సముచిత న్యాయం కల్పించిన మహా నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. అంతేకాకుండా తెలుగు ఖ్యాతిని ప్రపంచంలో చాటి చెప్పిన ఏకైక తెలుగు ముఖ్యమంత్రి అన్నారు. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో కని విని ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఆ కార్యక్రమాలను ఆచరణలో పెడుతున్న ఘనత కూడా చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ కే చెల్లుతుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో బిసి మహిళా నాయకులు గిరిజ, రమ, ప్రియా, నాయకులు వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.





## ఊరు వాడలో ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం నందు ఊరు -వాడ లో ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారి 29 వ వర్ధంతి ను నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాలతో నగరి నియోజకవర్గం నందు పార్టీ శ్రేణులు వాడవాడల ఘనంగా నిర్వహించారు.ఎన్‌టిఆర్ చిత్ర పటానికి నివాళులు అర్పించి, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. నగరి ఎన్‌టిఆర్ విగ్రహంకు పూలమాల వేసి,అన్నదానం చేశారు. పుత్తూరు పట్టణంలో ఎన్‌టిఆర్ జీవిత విశేషాలతో కూడిన ఫోటో ఎగ్జిబిషన్, ప్రత్యేక వైద్య శిభిరం ఏర్పాటు చేశారు.వడమాలపేట నందు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. విజయపురం మండలం లో ఇళ్లత్తూరు నందు అన్నదానం, విజయపురం హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నింద్ర లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, అన్నదానం చేశారు. పలు గ్రామాల్లో, వార్డుల్లో ప్రజలు, అభిమానులు ఎన్ టి ఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి చిత్రపటాలు ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆరుగురుకి జరిమానా

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో శనివారం శ్రీకాళహస్తి న్యాయస్థానం వారు ఆరుగురుకి జరిమానా విధించినట్లు రెండవ పట్టణ సీఐ వెంకటేశులు తెలిపారు. శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆరు మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు వారిని అదుపులోకి తీసుకుని శ్రీకాళహస్తి న్యాయస్థానంలో హాజరు పరిచామన్నారు. న్యాయస్థానం వారు ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున ఆరుగురుకి మొత్తం రూ. 60 వేలు జరిమానా విధించారని సీఐ తెలిపారు.



## ఘనంగా ఎన్.టి.ఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు శనివారం ఉదయం మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి మాట్లాడుతూ తన నటనతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందిచరిత్రలోనే 9 నెలల్లోపార్టీని స్థాపించి విజయకేతనం ఎగరవేసి నాయకుడు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి పేదల ఆకలి తీర్చడానికి రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన వ్యక్తి ఆయన ఆదర్శాలకు అనుగుణంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అన్నదాన కాంటీన్ ఏర్పాటుచేసి ఎంతోమంది పేదలకు ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సివిరెడ్డి ,రత్నమ్మ, పోలీస్ గిరి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సమితి యాదవ్, సుబ్రహ్మణ్యం రాజు ,గంగాధర్ ,సమీర్ వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం భీమ గాని పల్లి మాజీ సర్పంచ్ రమణ సల్లవారిపల్లి హరికృష్ణ రెడ్డి కంగా నెల్లూరు రమణ,మంగళం సోము ,సంజీవ ఏటవాకిలి మహేంద్ర ,రెడ్డప్ప చదల వెంకటరెడ్డి జనసేన నాయకులు జిల్లా సమన్వయకర్తచిన్న రాయల్ మండల అధ్యక్షుడు విరుపాక్షి బాలాజీ నాయక్ ,హరి నాయక్, బొట్టు శీను తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపీడీఓ బాలాజీ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంపై శనివారం పెద్దపంజాణిలో ర్యాలీ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మూడవ శనివారం ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం పెద్దపంజాణి మండలంలో అన్ని గ్రామపంచాయతీలలో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ వెలుగు సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొని ర్యాలీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ చేపడుతామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వద్ద నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ మండల ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి భాస్కర్, పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ గజేంద్ర, టైపిస్ట్ నాగరాజు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాల పట్ల స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాల గురించి గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులకు వివరించారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి



**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం శాంతిపురంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ యుగ పురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు అనేక సేవలు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.అదేవిధంగా పలు పంచాయితీలలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటం ఏర్పాటు చేసే ఘనంగా నివాళులు అర్పించారు. రాళ్ళ బూదుగురులో బస్టాండు కూడలి వద్ద నందమూరి తారక రామారావు చిత్రపటం ఏర్పాటుచేసి పూజా కార్యక్రమం నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ నాయకులు విశ్వనాథ నాయుడు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవిలాల పంచాయతీలో స్వచ్ ఆంధ్ర, స్వచ్ఛ దివస్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలంలో శనివారం అవిలాల గ్రామ పంచాయతీ నందు ప్రభుత్వ పిలుపుమేరకు క్లీన్ స్టార్ట్ థీమ్‌తో స్వచ్ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి సి వి రమణ మాట్లాడుతూ అవిలాల పంచాయతీని పరిశుభ్రతతో, నాణ్యమైన నీటి సరఫరా చేస్తూ, చెత్త మురుగు నీరు ఎక్కడ నిలువ లేకుండా మౌలిక సదుపాయాలతో పంచాయతీని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం పాలాభిషేకం తో పాటు విశేష పూజలుఅత్యంత వైభవంగా జరిగాయి. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించిపూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

# ఉచిత కరెంటుకు దరఖాస్తులు

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** వెనుకబడిన తరగతుల జాబితాలోని 32 కులాలకు 100 మరియు150 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ సౌకర్యానికి మండల విద్యుత్ శాఖ కార్యాలయంలో మాజీ ఎంపీపీ మురళీకృష్ణ అధ్యక్షతన శనివారం విద్యుత్ శాఖ అధికారులకు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతులకు చెందిన మాజీ ఎంపీపీ మురళీకృష్ణ, రాజశేఖర్, కృష్ణయ్య, రవి గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘన జీవామృతంపై రైతులకు అవగాహన



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** ఘన జీవామృతంపై రైతులకు ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ రమేష్ అవగాహన కల్పించారు. మండలంలోని దుస్సావారి పల్లి గ్రామంలో రైతు రెడ్డెమ్మ తో 200 కేజీ ల ఘన జీవామృతంను తయారు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ ఎరువులను వినియోగించి వ్యవసాయ పంటలు సాగు చేయడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. తక్కువ పెట్టుబడులతో పంటలు సాగు చేయవచ్చని తెలిపారు. రసాయన ఎరువుల వాడకండి తగ్గించాలని సూచించారు. ఘన జీవామృతం తయారు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఘన జీవామృతమును విత్తనాలతో కలిసి ఏవిధంగా వేయాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సునీత, ఓబులేసు, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# మండలం అంతటా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో అన్ని పంచాయతీ లలో శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచుల,నాయకులు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు హాజయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ స్వచ్ఛత దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు,మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, ఆర్ ఎస్ మనీ, పివి నాగరాజు,చలపతి, గోపాల్,కేదార్నాథ్ నాయుడు,ఈడుగ రమేష్,మురుగేష్,ముని రెడ్డి,శివ, శ్రీనివాసుల రెడ్డి,సరిత, శ్యామలమ్మ,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుంది

**ఓజిలి,మేజర్ న్యూస్:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుం టుందని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణం వద్ద స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఓజిలి ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛా%శీ%ధ్ర - స్వచ్ఛ దివస్ ను నిర్వహించడం జరిగిందన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుంది అని ఆమె అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు గురి కావాలసి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈఓ 2 చంద్రశేఖర్, ఏపీఓ ఉషారాణి,ఐసిడిసి సూపర్వైజర్ సుజన ,సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న, టైపిస్ట్ రవీంద్రబాబు, సచివాలయ సిబ్బంది ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల్లో బ్యాంకు లింకేజి లెక్కలు తేడా !

## - గ్రూపు సభ్యులకు ఇద్దరి తప్పుండగా ఒకరిపైనే ప్రచారం

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల గ్రామపంచాయతీలో శ్రీరామ పొదుపు సంఘం ఐడి నెంబర్ 011038120090101009 అనే కోడ్‌తో 01 అక్టోబర్ 1999 లో ప్రారంభమైనది. అప్పటి నుండి గ్రూపు అకౌంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పుంగనూరు బ్రాంచ్ నందు ఉండేది.ఐతే గతం లోనే అప్పటి గ్రూపు లీడర్లు ఇద్దరూ గ్రూపు డబ్బులు మొత్తం స్వాహా చేసి అప్పట్లోనే సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పుంగనూరు నుండి వన్‌టైం సెటిల్‌మెంట్‌కు నోటీసులు వచ్చాయి. అప్పుడు గ్రూపులో గల సమస్యలపై సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం 2019లో ఆడిట్ రిపోట్లు అడగగా అవన్నీ వద్దని,తిరిగి గ్రూపును ప్రారంభించి గ్రూపు తరపున ఒక బుక్ కీపర్ ను ఏర్పాటు చేసుకుని ఇండియన్ బ్యాంకు చౌడేపల్లి శాఖలో 6809198385 అనే అకౌంట్ ద్వారా లావాదేవిలు జరుపుతున్నామని, ఒక సారి 70,000 రూపాయలు బ్యాంకు లింకేజి తీసుకొని తిరిగి చెల్లించామని,ఆ తర్వాత జులై 2022లో సదరు బ్యాంకు లో 9.90 లక్షలు బ్యాంకులింకేజి క్రింద లోన్ తీసుకున్నామని, సంఘం లో వసూలు చేసిన డబ్బులు ఏదైతే ఉందో దాన్ని గ్రూపు లీడర్లు ఇద్దరూ పంచుకు తిన్నామని, ఎంత డబ్బులైతే మేము గ్రూపు లీడర్లు తిన్నామో,ఆ మొత్తం మొదటి లీడరు, రెండవ లీడరు వద్ద వసూలు చేసి 31 జనవరి 2025 లోగా చెల్లిస్తామని మినిట్స్ పుస్తకములో రాయడం జరిగింది, రెండవ లీడర్ మినిట్స్ పుస్తకం తీసుకొని వెళ్ళిన తర్వాత సదరు మినిట్స్ పుస్తకం లో ఇరికించి మొదటి లీడరే కట్టాలని మొదటి లీడర్ పైనే అభియోగం మోపుచున్నారు. సదరు లెక్కలు తప్పిదాలు మొదటి లీడరు, రెండవ లీడరు ఇద్దరు కట్టించాల్సిన చోట మొదటి లీడరు పైనే అభియోగం మోపడం జరిగింది. ఈ మినిట్స్ ఇరికించి రాసిన వారి పై విచారణ చేసి వారి పై కూడా చట్టరిత్యా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందని మొదటి గ్రూపు లీడరు తెలిపింది. ఉన్నతాధికారులు దీనిపైన సమగ్ర విచారణ చేసి నిజానిజాలు రాబట్టి ఎవరెవరైతే గ్రూపు లీడర్లు స్వాహా చేశారో 1999 నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం జరిగిన ఆడిట్ రిపోర్టర్ల ఆధారంగా స్వాహ చేసిన ప్రతి గ్రూపు లీడర్ల పైన చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ప్రస్తుత మొదటి లీడర్ కోరడమైనది.

# ప్రజల అభిమాన నాయకుడు దివంగత నేత ఎన్టీఆర్

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర అభిమాన నట సార్వభౌముడు, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మరువలేని మహానుభావుడని కొనియాడారు. శనివారం ఆయన 28వ వర్ధంతిని పురస్కరించుకొని దొరవారిసత్రం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రిగా నిరుపేదలకు అమలు చేసిన ఎన్నో పథకాలను గురించి గుర్తు చేసుకున్నారు.స్వార్థం లేని నాయకునిగా,రాష్ట్ర అభివృద్దే ప్రధానలక్ష్యంగా అహర్నిశలు కృషిచేసి అశ్రువులు బాసిన అలాంటి మహనీయుడు ఇక ఎన్నడూ పుట్టబోరని కొనియాడారు.తెలుగుదేశం పార్టీకి ప్రధాన సృష్టికర్త ఎన్టీఆర్ ఏ నని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ ఇట్టిగుంట రత్నయ్య,మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మైనారిటీ సెల్ నాయకుడు షబ్బీర్, బీసీ సెల్ నాయకులు వెంకటయ్య, మండల పార్టీ సెక్రటరీ మనోహర్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, ప్రసాద్ నాయుడు,కిషోర్ నాయుడు, గోపాల్ రెడ్డి, శేఖర్, పురుషోత్తం,మనీ, బాబు నాయుడు,తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఎస్ఆర్ పురంలో ఘనంగా ఎన్టీఆర్ కు నివాళి



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.. తెలుగుదేశం పార్టీ పితామహుడు నటసార్వభౌముడు నవరసాలు కలిగిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఎన్టీఆర్ సేవలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకుడు బాలాజీ నాయుడు మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ ఎస్ఆర్ పురం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగరాజు , జలంధర్ నాయుడు ,సూరీ రెడ్డి నాగరాజు ,దాము ,చిన్నబ్బరాజు ధనుంజయ నాయుడు ,మాబు భాష, మెదవాడ ఢిల్లీ, మోహన్ నాయుడు, సుబ్రహ్మణ్య నాయుడు, బల్ల వెంకటేష్ నాయుడు లోకనాథం ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెంబేడులో రైతులకు అవగాహన సదస్సు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పురుగు మందుల కంపెనీ ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శనివారం చెంబేడు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఒంగోల్ రీజినల్ డిమాండ్ జనరేషన్ మేనేజర్ వినయ్‌కు మార్ మాట్లాడుతూ ఇండోఫిల్ కంపెనీ వారు అంతర్జాతీయ ప్రమాణాలతో భారతదేశ వాతావరణ పరిస్థితులకు తగ్గట్టుగా పురుగుమందులను తయారు చేస్తుందన్నారు. అలాగే వరి పంటకు సంబందించిన ఎరువుల యాజమాన్యం, తెగుళ్ళు మరియు పురుగు మందుల గురించి వివరించారు. అలాగే ప్రస్తుతం వరి పంటలో సుడిదోమ ఉధృతి అధికంగా ఆశించి వరి పంటను ఎక్కువ నష్టం కలుగ చేస్తుందన్నారు. దీని నివారణకు ఇండోఫిల్ కంపెనీ వారు నూతనంగా తీసుకు వచ్చిన స్కైస్టార్ అనే మందును సిఫార్సు చేశారు. దీని మోతాదు ఎకరాకు 133.2 గ్రా. 180 - 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే పాము పొడ మరియు కుళ్ళు తెగుళ్ళ నివారణకు ఐగ్లేర్ మందును ఎకరాకు 150% వాడుకోవలన్నారు. ఈ సదస్సుకు వచ్చినటువంటి రైతన్నలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మందులపై సందేహాలకు తమ కంపెనీ ప్రతినిధులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని వారి సేవలను సద్వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రీజినల్ డిమాండ్ జెనరేషన్ మేనేజర్ వినయ్ కుమార్, డిజిఈ సతీష్ కుమార్, డిజిఓ శివ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో విల్లా శిక్షణ తరగతులు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల వెలుగు సమాఖ్య కేంద్రంలో ఏపీఎం సుధారాణి ఆధ్వర్యంలో విల్లా శిక్షణ తరగతుల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిడి నాగేశ్వరరావు, ఎంపీడీవో శివరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ జనవరి 20 నుండి ప్రతి ఒక్క గ్రామాలలో ఉల్లా శిక్షణ తరగతులను ప్రారంభించాలని సంఘమిత్రాలకు సూచించారు. నిరీక్ష రాశులను గుర్తించి వారికి అర్థమయ్యే విధంగా బోధన చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఎడ్యుకేషన్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, ఎంపీడీవో శివ రాజన్, ఏపీఎం సుధారాణి,సీసీ లోకనాథ్ రెడ్డి, సహదేవ్, సంఘమిత్రాలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చెంగల్‌రాయ యాదవ్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలలో భాగంగా కార్వేటినగరం గాండ్లమిట్ట కూడలి వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్య నిర్వ కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, బూత్ కమిటీ అధ్యక్షులు సురేష్ రాజు, వాసుదేవ రెడ్డి, మనోవ, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్ మాజీ డీఎల్‌డీఏ. చైర్మ న్ అక్కల తిరుమలనాద్, రామచంద్ర రాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు జగన్నాథం,మాజీ ఎంపీటీసీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, పరంధామ, చెల్లయ్య ,దేవా రెడ్డి, యోనా, అన్నా రెడ్డి హేమంత్ రెడ్డి, రవిరాజు, చిరంజీవి, బాలాజీ, దస్తగిరి, ఇమ్రాన్, గోవిందస్వామి, గోపాల్ శెట్టి, కృష్ణ యాదవ్, బాలాజీ, కుమార్ స్వామి రాజు, గణేష్, సందాని, చెంగల్ రాయలు,మురళి, సోమశేఖర్ యాదవ్, సోమశేఖర్, రాజా తంగవేలు,దాసరి గణేష్, దామోదరం, మురళి, ఇమ్రాన్, చిరంజీవి, గణేష్ రాజు, కరుణాకర్, సోమశేఖర్, అన్నా రెడ్డి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



# తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్ : ఎమ్మెల్యే గురజాల

## చిత్తూరులో ఎన్టీఆర్‌కు ఘన నివాళి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ కొనియాడారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, వెండితెర ఇలవేల్పు నందమూరి తారక రామారావు వర్ధంతిని చిత్తూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు.. సమాజమే దేవాలయం.. అన్న ఎన్టీఆర్ మాటలే స్ఫూర్తిగా రాజకీయంలోకి వచ్చినట్లు చెప్పారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని డీసీసీబీ ఆవరణం, నగరపాలక కార్యాలయం, జిల్లా పరిషత్ ఆవరణం, గాంధీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. గాంధీ సర్కిల్లో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, రాజేశ్వరి, అట్లూరి శ్రీనివాసులు, జిల్లా వాణిజ్యవిభాగ కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తెదేపా, భాజపా, జనసేన పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్తూరు రూరల్4, అర్బన్-2, గుడిపాల మండలం ఒకరు చొప్పున మొత్తం ఏడు మందికి రూ.11.86 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న పేదవారికి సీఎం సహాయ నిధి వరం లాంటిదని ఎమ్మెల్యే అన్నారు.





# శివయ్య సేవలో పబ్లిక్ కమిషన్ చైర్మన్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్ పర్సన్ ప్రీతి సుధన్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారిని దేవస్థానం డిప్యూటీ ఈఓ ఎన్.ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ అనంతరం జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, పి.ఆర్.ఓ రవి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పలమనేరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** 2024 సాధారణ ఎన్నికల అనంతరం తనపై నమోదుచేసిన అక్రమ కేసుకు సంబంధించి శనివారం పలమనేరు పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ హాజరైనారు. అనంతరం తనను కలుసుకోవడానికి అక్కడికి చేరుకున్న పట్టణ, నియోజకవర్గ నాయకులు, అభిమానులు, కార్యకర్తలను కలుసుకొని ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగితెలుసుకొని ఎవరూ అధైర్య పడనవసరంలేదని అందరికి అండగా ఉంటానని భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెడ్డప్ప, బాలాజీ నాయుడు,మురళీకృష్ణ,చెంగారెడ్డి, ముజ్జు, హైదర్, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, హేమంత్ యాదవ్, షరీఫ్, ఎర్రబెల్లి శ్రీనివాసులు, హేమంత్, నరేష్, ప్రహల్లాద, శ్యామ్,సోమశేఖర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, సేటు పాల్గొన్నారు.

# తిరుమలలో విజిలెన్స్ నిఘా పూర్తిగా వైఫల్యం చెందింది

## టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకరరెడ్డి



**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:**

తిరుమల విషయంలో గత ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేసిన కూటమి ప్రభుత్వం మీరు అధికారంలోకి అండగా ఉండగా జరుగుతున్నది ఏంటని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు చెప్పేవి మాటలు, మీ పాలనలో మద్యం, మాసం తిరుమలలో పట్టుబడుతున్నాయన్నారు. శ్రీవారి ఆలయానికి సమీపంలో గుడ్డు బిర్యాని పట్టుబడింది అంటే టీటీడీ వైఫల్యం మరోసారి బుట్ట దాఖలైంది. మారణాయుధాలతో వచ్చిన పట్టించుకోలేని పరిస్థితికి తీసుకువచ్చారు. మీ ఎల్లో మీడియా ద్వారా అబద్ధపు ప్రచారాలు చేశారు. టిడిపి నాయకులు సేవలో టిటిడి చైర్మన్ పనిచేస్తున్నారు, భక్తులను పట్టించుకోవడం లేదు. తిరుమల కొండపై ఎర్ర చందనం స్మగ్లింగ్ చేస్తూ 4సార్లు పట్టు బడ్డారు, 40 సార్లు పట్టుబడకుండా తప్పించుకు తిరిగి ఉంటారు. లడ్డు ప్రసాదం విషయంలో మాపై నింద మోపారు, మాపై నేరారోపణలు చేశారు. ఈరోజు పవన్ కళ్యాణ్, చంద్రబాబును ప్రశ్నించాలని సనాతన హిందూ ధర్మం కోసం పీఠాధిపతులు, హిందుత్వ సంఘాలను కోరుతున్నామన్నారు.

# పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరూరు సమీపంలో శనివారం ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. స్థానికులు కథనం మేరకు కోట నుంచి సూళ్లూరుపేట వైపు వెళ్తున్న సూళ్లూరుపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆరూరు సమీపంలో అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రయాణికులు పలువురికి స్వల్ప గాయాలు కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. గాయాలపాలైన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.



# నెలలో మూడవ శనివారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## తుడ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



నెలలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్‌లో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుడ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అన్నారు. శనివారం ఉదయం తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఉపాధ్యక్షులు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి పల్లె, పట్టణంలో తమ ఇంటితో పాటు, పరిసరాల్లో క్లీన్ అండ్ గ్రీన్ పాటించడం జరుగుతోందన్నారు. దీనివల్ల చాలావరకు వ్యాధులు రావడం తగ్గిందన్నారు. ప్రతి మూడవ శనివారం పల్లెలు, పట్టణాలు, కార్యాలయాలు, పరిసరాలు శుభ్రపరుచుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగానే తుడ కార్యాలయంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.

అనంతరం ప్రతి రోజు పరిస రాల పరిశుభ్రత కొరకు సమయం కేటాయిస్తానని స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేసి కార్యాలయ ఆవరణంలో ఉన్న పిచ్చిమొక్కలను, చెత్తను సిబ్బందితో కలిసి శుభ్రపరిచి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకట నారాయణ, ఎస్.ఈ.కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, ప్లానింగ్ అధికారి దేవి కుమారి, ఉద్యాన శాఖ అధికారి మాలతి, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# తెలుగుదనానికి ప్రతిరూపం నందమూరి తారక రామారావు

## - మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమం కోసం దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని మరణం లేని మహనీయుడు నందమూరి తారక రామారావు అని ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదని అదొక ప్రభంజనం అనిఅదొక సంచలనంమని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం స్మరించుకున్నారు తెలుగువాడి విశ్వరూపం విశ్వావిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అని తెలుగుజాతికే గర్వకారణమని నందమూరి తారక రామారావు పై మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం ప్రశంసల వర్షం కురిపించారు.సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ స్థాపించారని మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీల బడుగు బలహీన వర్గాలనే వర్గవిబేధాలు లేకుండా అందరికి రాజ్యాధికారాన్ని తెచ్చిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని చాటుతూ ప్రజా క్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయ వ్యక్తి ఎన్టీఆర్ అని ప్రశంసల జల్లు కురిపించారు. నేడు అమలులో ఉన్న అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి.. కిలో బియ్యం రూ/ 2 కే అందించి ప్రజల ఆకలి తీర్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని నొక్కి చెప్పారు. వృద్ధాప్య పింఛన్లు తెచ్చి వృద్దలకు అండగా నిలించిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు."యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు . ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు. ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణి రాణించారని కొనియాడారు.తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారని అన్నారు.తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ నినదించారు అని ఆయన అన్నారు. కోట్లాది హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ సిరసం బెట్టి విజయభాస్కర్ రెడ్డి,గున్నం సేవ ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, సంచి కృష్ణయ్య,దార్ల రాజేంద్ర,తెలుగుదేశం పార్టీ నాయ

### చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే గొప్ప - మహనీయుడు ఎన్టీఆర్

### - యువ నాయకులు నెలవల రాజేష్

తెలుగుజాతి స్ఫూర్తి, కీర్తి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలన్న తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యంగ్ డైనమిక్ లీడర్ నెలవల రాజేష్ కొనియాడారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారని అన్నారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారని నెలవల రాజేష్ గుర్తు చేశారు.ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని ఎన్టీఆర్ చాటి చెప్పారని నెలవల రాజేష్ అన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పని చేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు అయ్యారని వెల్లడించారు. పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు



జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం మనమందరం ప్రతి అడుగూ ప్రజల కోసం అనే సంకల్పం తీసుకుందామని సూచించారు.అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం, రూ.2 రూపాయలకు కిలో బియ్యం, యువతకు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలను ఎన్టీఆర్ కల్పించారని కొనియ డాడారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్ర ప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించుతూ అధికారాన్ని కైవసం చేసుకున్నారు దిగవంత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు. ఆ తరువాత మూడు దఫాలుగా 7 సంవత్సరాల పాటు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి, అప్పటి వరకు అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారనీ తెలిపారు.తెలుగు జాతి కీర్తి శిఖరంతెలుగు లెజెండ్.నందమూరి తారకరామారావు తెలుగుజాతి గుండెల్లో చెరగని జ్ఞాపకం. నిలువెత్తు స్ఫురద్రూపం. క్రమశిక్షణకు పర్యాయపదం. తెలుగువారి ఆత్మగౌరవం ప్రతీక. అన్నీ కలగలిపి నందమూరి తారకరామారావు. రాముడు, కృష్ణుడు, రావణుడు, దుర్యోధనుడు తదితర పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగు వారి గుండెల్లో చిరస్మరనీయులు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు,మాజీ ఏఎంసీ చైర్మన్ సిరసం బెట్టి విజయభాస్కర్ రెడ్డి,గున్నం సేవ ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## మధురాయల్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో మధు రాయల్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మధు రాయల్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అన్నగారు చలనచిత్ర రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీవిజయకేతనం ఎగరవేసిన నాయకుడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకలి తీర్చడానికి కిలో బియ్యం రెండు రూపాయలకే అందించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు అన్నారు జై ఎన్ టి ఆర్ జై తెలుగు దేశం పార్టీ అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంతోషమే.. నా సంతోషం : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కార్యకర్తల సంతోషమే తన సంతోషమని, పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలు ఆర్థిక పురోభివృద్ధి సాధించి జీవనం సాగించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. తన పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తల కోసం తెప్పించిన ఈ-ఆటోలు, ఈ- స్కూటర్లు, సైకిళ్ళు, తోపుడు బండ్లు, టీ స్టాల్స్, పానీ పూరి బండ్లను శనివారం సంబంధిత లబ్దిదారులకు పంపిణీ చేశారు. వీటిని జాగ్రత్తగా వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, జిల్లా తేదేపా అధ్యక్షుడు సీఆర్ రాజన్, రాజేశ్వరి, జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్ ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.





## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో టీ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం కార్య నిర్వహణ అధికారి టి బాపిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. స్వచ్ఛ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మన ఊరు-మన గుడి-మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో టి బాపిరెడ్డి దేవస్థానం అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం

## - డి ఆర్ ఓ మోహన్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాలు, పరిసర ప్రాంతాలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి కే.మోహన్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయం లోని మూడు బ్లాక్ లలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో డిఆర్ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇక పై ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సచివాలయంలోని జ్యోతిరావు పూలే భవన్, వివేకానంద భవన్, అంబేద్కర్ భవన్ లోని కార్యాలయాలను పరిశీలించి ప్రతి సెక్షన్ లోనూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ ఆహ్లాదకర వాతావరణంలో విధులు నిర్వహించుకునేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా సచివాలయంలో ఉన్న ప్రాంతాలను కలియ తిరుగుతూ అధికారులు సిబ్బందితో పాటు పారిశుద్ధ్య పనులలో స్వయంగా పాల్గొని, మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రవి కుమార్, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, ఎస్సి కార్పొరేషన్ ఈడి రాజ్యలక్ష్మీ, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

### - రూ: 3 లక్షల 8365

### రూపాయల ఆదాయం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** గ్రామదేవత పోలేరమ్మ ఆలయ హుండీ నగదు లెక్కింపు కార్యక్రమాన్ని శనివారం దేవాదాయ శాఖ అధికారులు చేపట్టారు. ముందుగా ఆలయం వద్ద పూజలు నిర్వహించి హుండీలో నగదును లెక్కించారు రూ: 3లక్షల 8365 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ గూడూరు ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఈవో రవికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల కుబేరుమణి ,చేవూరు చెంగయ్య తదితరులు ఉన్నారు.



## మరుపురాని మహా మనిషి అన్న ఎన్టీఆర్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజల గుండెల్లో మరుపు రాని మహా మనిషి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు అని రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా అన్నారు. రేణిగుంట పట్టణంలోని శుక్ర వారం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి జోహార్ ఎన్టీఆర్ అంటూ ఘన నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, టిడిపి నాయకులు డి. పుష్ప నాదం, మాజీ సర్పంచ్ జ్యోతినారాయణ శివయ్య నాయుడు, కొరియర్ రవి, ఒడ్డిమిట్టి కిరణ్, పలువురు మాజీ పంచాయతీ వార్డు సభ్యులు శంకరయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్టీఆర్ 29 వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. తిక్క వరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అదే విధంగా చిల్లకూరు గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పలువురు నాయకులు నివాళులు అర్పించారు. వర్ధంతి కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చిరంజీవి, మేకల కుమార్ యాదవ్, వెంకటేశ్వర్లునాయుడు, మునిశేఖర్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మేగనూరు వెంకట కృష్ణయ్య, నాగరాజు, పద్మజ, చందు, నరసింహులు, చిల్లకూరు పట్టాభిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, నాయకులు కార్యకర్తలు పెద్ద సంక్యలో పాల్గొన్నారు.



## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. శనివారం మద్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గొల్లపల్లి సిసింద్రీ మాదిగ మాట్లాడుతూ మాదిగ ఓట్లతో మూడుసార్లు ఎంపీగా ఒకసారి కేంద్రమంత్రిగా చేసినటువంటి మాజీ ఎంపీ చింతా మోహన్ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణలో మాట్లాడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ శేషు, మాదిగ ఉద్యోగుల సమైక్య గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తోల నారాయణ భాస్కర్ మంద వెంకటేశ్వర్లు పల్లిపాటి మస్తానయ్య మాదిగ కనుపూర్ శివయ్య మాదిగ మంద మల్లికార్జున మాదిగ ఉద్యోగస్తుల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల వద్ద పారిశుద్ధ్య పనులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయం వద్ద పారిశుద్ధి పనులు నిర్వహించారు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యనికి పెద్దపీట వేస్తున్నారు. ప్రతి మూడవ శనివారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద పారిశుద్ధ పనులను చేపట్టడం జరుగుతున్నది. శనివారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద చెత్తా చెదారం తొలగించడం జరిగింది. అంతేకాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా, ఈ కార్యక్రమం జరగడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో విద్యావతి, ఇన్చార్జి ఈవోపీఆర్టి నాగరత్నమ్మ, పారిశుద్ధ కార్మికులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి విజయకుమార్ నాయుడు సూచనలతో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎం సుబ్బయ్య. తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గాది పాకల గోపి ఘన నివాళులర్పించారు.



# ఘనంగా దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం వాకాడు అశోక పిల్లర్ సెంటర్ సమీపంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండల టిడిపి కమిటీ కన్వీనర్ మధు రెడ్డి టీడీపీ జండాను ఆవిష్కరించారు, నందమూరి చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టె,పండ్లు, పాలు పంపిణీ చేశారు, మధు రెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరం కాపాడిన నందమూరి తారకరామారావు ఒక్కడేనని, ఆ దిశలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నందమూరి ఒక్కడేనని కొనియాడారు. నందమూరి తారకారామారావు లేని లోటు తీరని లోటని ఎప్పటికీ ఆయన మన హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, విజయశేఖర్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి రైతు కార్యదర్శి తిరుమూరు శ్రీనివాస్ రెడ్డి, నంద గోపాల్ రెడ్డి, కోట శ్రీనివాసులు, అన్నమేటి చంద్రయ్య, వేణు నాయుడు, మోహన్ నాయుడు, నెల్లూరు సుధాకర్ రెడ్డి, కుంచం దయాకర్, వెంకటేష్,గోపి నాయుడు, పేట శ్రీహరి, ఎంపిటి పోలయ్య, తీపల పూడి రమణయ్య, బిజెపి నాయకుడు కృష్ణయ్య, కోటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**కోట, మేజర్‌న్యూస్:** కోట పట్టణంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఘనంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మొత్తం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ 1982 వరకు తెలుగువారి ఆత్మగౌరవాన్ని మొత్తం ఢిల్లీలో తాకట్టు పెట్టారు అని చెప్పారు. 1983 నుంచి ఎన్టీఆర్ గారు ఆ తాకట్టుని విడిపించేశారు అని చెప్పారు. తెలుగు వారికి మొదట రెండు రూపాయలకే బియ్యం ఇచ్చిన ఘనత మన ఎన్టీఆర్ గారికి మాత్రమే దక్కుతుంది అని చెప్పారు ఇట్లాంటి ఎన్నో పథకాలు ఆయన ప్రవేశ పెట్టాడు అని చెప్పారు. అన్నా క్యాంటీన్ వల్ల ఐదు రూపాయలకే అన్నం లభిస్తుంది అని చెప్పారు. ఎన్టీఆర్ గారిని ఇప్పుడు ఉన్న యువత మొత్తం ఒక ఇన్స్పిరేషన్ గా తీసుకోవాలని అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిలకూరు దశరామిరెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, మధు యాదవ్, రాధాకృష్ణారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరిలో అన్నదానం

**పుత్తూరు (పిచ్చాటూరు), మేజర్‌న్యూస్:**

పిచ్చాటూరు మండలం గోవర్ధనగిరి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, యుగపురుషుడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.ఇళంగోవ రెడ్డి, గంధమనేని రాజేష్, సతీష్ నాయుడు, బాలాజీ నాయుడు పార్లమెంటరీ సెక్రటరీ రవి నాయుడు, మాజీ టిడిపి పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రాజు, పద్దు రాజు, జయచంద్ర నాయుడు, రమణయ్య నాయుడు కొల్లాపూర్ రెడ్డి, గోవర్ధనగిరి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ క్రికెట్ విన్నర్స్‌గా ఎలక్ట్రానిక్ మీడియా

**గూడూరు, మేజర్‌న్యూస్:** బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ బహుమతులు అందచేశారు. శనివారం జరిగిన క్రికెట్ పోటీల ఫైనల్లో ఎలక్ట్రానిక్ మీడియా, వాకర్స్ క్లబ్ జట్లు పోటీ పడగా ఎలక్ట్రానిక్ మీడియా జట్టు ఘనవిజయం సాధించింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అంబేద్కర్ స్ఫూర్తితో కార్యక్రమాలు చేపట్టడంతో పాటుగా ఆటవీడుపుగా ఈ క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు. ముఖ్యంగా ఈ క్రికెట్ పోటీలు సజావుగా జరపడానికి కారణమైన బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ సభ్యులు సెనగ మస్తాన్, మల్లి, వారి అసోసియేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం విన్నర్స్‌గా నిలిచిన ఎలక్ట్రానిక్ మీడియా కెప్టెన్ పంతగాని శివ కుమార్, వారి జట్టు సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్రోఫీని ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా పోనక మల్లికార్జున్ రెడ్డి, ఒకటో పట్టణ ఎస్ఐ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఫ్లెమింగో ఫెస్టివల్ లో భాగంగా శ్రీసిటీలో ప్రత్యేక సదస్సులు



**- జీవవైవిధ్యం-పరిశ్రమల భాగస్వామ్యం, ఎకో-టూరిజం తదితర అంశాలపై చర్చలు**
**- ప్రకృతి పరిరక్షణ చర్యల కోసం సి ఎస్ ఆర్ కింద ఏటా కోటి వెచ్చిస్తామన్న శ్రీసిటీ ఎండీ**
**- సూళ్లూరుపేట ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శ్రీసిటీ స్టాల్ ను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్**

**తడ మేజర్‌న్యూస్:** శనివారం ప్రారంభమైన ఫ్లెమింగో ఫెస్టివల్ లో ఎంపిక చేసిన ఐదు కీలక వేదికలలో ఒకటైన శ్రీసిటీ, జీవవైవిధ్యానికి కార్పొరేట్ సహకారం, సుస్థిరత, ఎకో-టూరిజం అంశాలలో వినూత్న ఆలోచనలు రేకెత్తించే సదస్సులకు వేదికగా నిలిచింది. అలాగే సూళ్లూరుపేటలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శ్రీసిటీ ప్రగతిని ప్రతిబింబిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్ ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో జరిగిన కార్పొరేట్ సామాజిక భాద్యత (CSR) సదస్సులో కార్పొరేట్ చొరవ ద్వారా పర్యావరణ నిర్వహణ, సామాజిక స్పృహ అనే అంశాలను చర్చించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సి.సెల్వం, బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ (BNHS) డా. సత్య సెల్వం, శ్రీసిటీ చైర్మన్ సి.శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, వివిధ పరిశ్రమల ఉన్నతాధికారులు పాల్గొని సమిష్టిగా వివిధ కీలక అంశాలపై ప్రస్తావించారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌లో శ్రీసిటీ పాల్గొనడం సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ పట్ల దాని నిబద్ధతకు నిదర్శనం అంటూ కలెక్టర్ వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. పులికాట్ సరస్సు, నేలపట్టు కు సంబందించిన ప్రాముఖ్యతను, జీవవైవిధ్యాన్ని వివరించారు. జీవవైవిధ్యాన్ని రక్షించడానికి, ప్రకృతితో సమతుల్య సంబంధాన్ని పెంపొందించడానికి పరిశ్రమలు, స్థానికుల సహకారం యొక్క ఆవశ్యకతను హైలైట్ చేశారు. శ్రీసిటీ యాజమాన్యాన్ని అభినందించిన సెల్వం, తిరుపతి సర్కిల్ జీవవైవిధ్యాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణతో వ్యాపార లక్ష్యాలను సమతుల్యం చేయడానికి, కార్యక్రమాల అవసరాన్ని ఆయన వెల్లడించారు. పులికాట్ సరస్సు, వలస పక్షుల నివాసాలను రక్షించడానికి కార్పొరేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తూ BNHS డైరెక్టర్ డాక్టర్ కిషోర్ రితే ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. పరిరక్షణ ప్రయత్నాలను మరింత బలోపేతం చేయడం కోసం BNHSలో భాగస్వామ్యులు కావాలని కంపెనీలను కోరారు. శ్రీనిరాజు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ పట్ల శ్రీసిటీ నిబద్ధతను హైలైట్ చేశారు. ఇక్కడ కేవలం హరిత పరిశ్రమలను మాత్రమే ఏర్పాటు చేస్తున్నామన్నారు. అభివృద్ధితో పాటు ప్రకృతి పరిరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని తెలిపారు. BNHS ప్రేరణతో తిరుపతి నేచర్ సొసైటీని స్థాపించి ప్రాంతీయ జీవవైవిధ్య అట్లాస్‌ను అభివృద్ధి చేసామన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం మన దృక్పథానికి అనుగుణంగా పులికాట్ సరస్సు వంటి సంపదను కాపాడుకోవడానికి సమిష్టి, నిరంతర కృషి అవసరమని, ఇందుకోసం ఫ్లెమింగో ఫెస్టివల్ ఎంతో ఉపకరిస్తుందని డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ప్రకృతి పరిరక్షణ ప్రయోజనం కోసం శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబం తరపున CSR కింద ఏటా కోటి రూపాయలు వెచ్చిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా, శ్రీసిటీ పరిశ్రమల CSR ప్రయత్నాలను అభినందిస్తూ, జిల్లా కలెక్టర్, శ్రీనిరాజు ఇతర ప్రముఖుల సమక్షంలో IMOP, NS ఇన్స్ట్రుమెంట్స్, కెల్లాగ్స్, పార్సన్ ప్యాకేజింగ్స్, ఇసుజు మోటార్స్, THK, కోల్గేట్ పామోలివ్, డైకి అల్యూమినియం, బెర్గెన్ పైప్స్, డానియెలీ, హామిల్టన్, ఆస్ట్రోటెక్, పియోలెక్స్, SMCC, వెస్ట్ ఫార్మా పరిశ్రమల అధికారులకు జ్ఞాపికలను అందచేశారు. సదస్సులో పలువురు పరిశ్రమల ప్రతినిధులు ప్రసంగిస్తూ ఫ్లెమింగోలతో సహా వలస పక్షుల కోసం ఆవాసాలను రక్షించడానికి పరిశ్రమ-సమాజం సహకారం యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావించారు. అలాగే, స్థానిక క్రియా విశ్వవిద్యాలయంలో జీవవైవిధ్యం, చిత్తడి నేలల సంరక్షణపై రెండు రోజుల సమావేశం కూడా బిఎన్‌హెచ్ఎస్ కు చెందిన డాక్టర్ సత్య సెల్వం అధ్యక్షతన శనివారం ప్రారంభమైంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (IISER), పక్షి శాస్త్ర నిపుణుల భాగస్వామ్యంతో జరిగిన ఈ సమావేశంలో పులికాట్ సరస్సు యొక్క పర్యావరణ ప్రాముఖ్యతను ప్రముఖంగా చర్చించారు. వృక్ష, జంతు వైవిధ్యం, మత్స్య, పర్యాటక ప్రయోజనాలు, హైడ్రోలాజికల్ డైనమిక్స్, వాతావరణ మార్పు ప్రభావాలు, కాలుష్యం తగ్గించడం, స్థిరమైన పద్ధతులు, పరిరక్షణ ప్రయత్నాలలో సమాజ భాగస్వామ్యం గురించి కీలక చర్చలు జరిగాయి.





## మహాశివరాత్రిపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో వచ్చే నెల 21వ తేదీ నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలపై ఈ నెల 22వ తేదీ బుధవారం ఉదయం 11గంటలకు తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్ సమీక్ష నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముక్కంటి ఆలయ పరిపాలన భవనంలో జరిగే ఈ సమీక్షకు అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

## కాణిపాకంలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ దివస్ కార్యక్రమం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆంధ్ర -స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమం లోభాగంగా శనివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకుఆలయంలో లిస్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌లి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, ఈ కార్యక్రమంని ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తారు, దేవస్థానం బస్టాండ్ ప్రదేశంలో కార్యనిర్వహణధికారి కె. పెంచల కిషోర్ గారు, అధికారులు చీపుర్లు పట్టి బస్టాండ్ ప్రదేశాన్ని శుభ్రపరిచారు, ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఏఈఓ ధనుంజయ, శానిటరీ ఇన్స్పెక్టర్ తిరుమలగిరి బాబు, తదితరులు పాల్గొన్నారు.



## న్యాయం చేయాలంటూ సచివాలయం వద్ద నిరసన



**శాంతిపురం మేజర్ న్యూస్:** తమ వారసత్వంగా వస్తున్న భూములకు సంబందించిన భూ రికార్డును శాంతిపురం మండల రెవెన్యూ అధికారులు వేరే వారి పేరుకి మార్చారని నాయనపల్లి కి చెందిన లక్ష్మమ్మ కుమారుడు లక్ష్మీపతి కుటుంబ సభ్యులు శనివారం మండల సచివాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళన చేశారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం నాయన పల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మకు 30 సొంనేగానిపల్లి రెవెన్యూ గ్రామ దాఖలాల ప్రకారం సర్వే నెంబర్ 15 /5 లో 40 సెంట్లు భూమి జాతీయ రహదారి కి ఆనుకొని ఉన్నది ఈ భూమికి సంబంధించిన భూ రికార్డును కర్ణాటక రాష్ట్రం చిలకుత్తూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పేరు పైన రెవెన్యూ అధికారులు మార్చినట్లు వారు తెలిపారు. తమది నిరుపేద కుటుంబ మని కూలి చేస్తే గాని కడుపు నిండదని అలాంటి వారికి సంబంధించిన భూములు వేరే వారి పేర్లు ఎలా మారుస్తారని కన్నీరు మున్నీరు అయ్యారు. ఉన్న ఒక ఆధారం కోల్పోతే మాకు ఇక వేరే దిక్కేలేదని అన్నారు. తమ కుటుంబానికి జీవనాధారంగా ఉన్న భూమికి సంబంధించిన రికార్డులు వేరే వారి పేర్లకు మార్చడంతో మనస్థాపానికి గురై తమ కుటుంబం సచివాలయం ఎదుట ఆత్మహత్య చేసుకుంటున్నామన్నారు. తాము సాగు చేసుకుంటున్న భూమి సంబంధించిన రికార్డులు మా అమ్మ పేరు నే ఉన్నాయనుకున్నామని చూస్తే ఆన్లైన్లో వేరే వారి పేరు రావడంతో ఎందుకిలా జరిగిందని రెవెన్యూ అధికారులు అడిగితే సరైన సమాధానం రాకపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచుక ఆత్మహత్య చేసుకుంటున్నామన్నారు. విషయం తెలుసుకున్న సోనియగానిపల్లి సర్పంచ్ మంజునాథ్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు విజయరామి రెడ్డిలు మండల సచివాలయం వద్దకు వెళ్లి వారిని సముదాయించారు. పూర్తి వివరాలు తెలుసుకొని మీ కుటుంబానికి న్యాయం చేస్తామంటూ వారికి హామీ ఇచ్చారు మండల సచివాలయం వద్ద ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న తాసిల్దార్ శివయ్య అక్కడికి చేరుకుని రికార్డులు ప్రకారమే తమ సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేసి ఉంటారని పూర్తి వివరాలు తెలుసుకొని తగిన న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. తరువాత మంజునాథ్ రెడ్డి విజయరామి రెడ్డిలు చేస్తున్న కుటుంబ సభ్యులు తీసుకొని కుప్పం ఆర్డీవో కార్యాలయం కి వెళ్లారు ఇక్కడ ఆర్డీవో కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. దీనిపై పూర్తి వివరాలు సేకరించి తగు న్యాయం చేస్తామని ఆర్డీవో శ్రీనివాసరావు వారికి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.




## చిత్తూరు పార్లమెంటుకు రెండవ ర్యాంకు

**- హర్షం వ్యక్తం చేసిన చిత్తూరు పార్లమెంటు కమిటీ సభ్యులు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెం టుకు రెండవ ర్యాంకు దక్కించుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు మాజీ ఎమ్మెల్యే ఏ.యస్.మనోహర్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు కాజూరు శ్రీనివాసులు, కమిటీ సభ్యులు జిల్లా ఇన్చార్జి మంత్రి రాం ప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అమర్ నాథ్ రెడ్డి, గురజాల జగన్మోహన్, డాక్టర్ థామస్, డాక్టర్ మురళీమోహన్, గాలిభాను ప్రకాష్ ల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎం.పి., ఎమ్మెల్యేల సమన్వయం.., చిత్తశుద్ధికి ఇదో నిదర్శనం అన్నారు. చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి సహకరించాల్సిన ప్రతిపక్ష నాయకులు, ప్రజా శ్రేయస్సును గాలికొదిలేసి, బాధ్యతగా రాహిత్యంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ప్రజాభ్యున్నతి కోసం ఎవరు పాటు పడుతున్నారో ప్రజలకు తెలుసునని, పనిచేసే వారిపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజా కోర్టులో గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు.

## కాణిపాకం గణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి



**ఐరాల,(మేజర్ న్యూస్).** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార ని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.జి.ఉమా కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, , వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ , ఆలయ ఎఈఓ రవీంద్రబాబు లు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రా లు, అందజేశారు. ఈ కార్యక్రమంలో ,, ,టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఐరాల మండల తహశీల్దార్ మహేష్ కుమార్ , కాణిపాకం ఎస్ ఐ ధరణిధర, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.